నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12


## పేదల భూములు కాజేసిన చరిత్ర ఏనుగుది



పోచారం శ్రీనివాసరెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

- కమీషన్లు తీసుకొనే వారు ఏం అభివృద్ధి చేస్తారు..
- బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి
- వర్ని మండలంలో విస్తృతంగా ప్రచారం

-11లో..

డిచ్‌పల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు వెల్లువలా తరలివచ్చిన ప్రజలు.. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాజిరెడ్డి



# గల్ఫ్ కార్మికులకూ బీమా ధీమా

డిచ్‌పల్లి సభలో ప్రకటించిన సీఎం కేసీఆర్

- ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమే
- కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంటే దిక్కు
- ధరణి కావాల్నా.. దళారులు కావాల్నా మీరే ఆలోచించుకోవాలన్న ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రైతులకు మేలు
- బీడీ కార్మికులు, టేకేదార్లకు కొత్త పింఛన్లు
- ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్
- వెల్లువలా తరలివచ్చిన జనం



**కొట్లాడి సాధించుకున్న** తెలంగాణలో సంపద పెంచినం. సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు పంచినం. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలు, రైతులకు మేలు జరుగుతుంది.పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశమిస్తే మళ్లీ గోసపడుడేనని సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంట్ ఉంటుందని, 24 గంటలు కరెంట్ కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. ధరణిని ఎత్తేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ధరణి ఎత్తేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని హెచ్చరించారు. ధరణి కావాల్నా.. దళారులు కావాల్నా ప్రజలు ఆలోచన చెయ్యాలని కోరారు. నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో గురువారం డిచ్‌పల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ చేసిన వైఫల్యాలు, బీఆర్ఎస్ సాధించిన విజయాలను సవివరంగా ప్రజల ముందుంచారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగింది.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో చర్చ పెట్టాలి.. ఓటు వజ్రాయుధం లాంటిది. ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ ఆగమైతమని, అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

– నిజామాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/డిచ్‌పల్లి

లోపలి పేజీల్లో

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- కృష్ణాజివాడి, బ్రహ్మజివాడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

## కేసీఆర్ మరోసారి సీఎం కావాలి

-వివరాలు 8 లో..



కృష్ణాజివాడిలో ప్రచారంలో జాజాల